# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శనివారం | 8 | జూన్ | 2024    పేజీలు: 5


## గ్రూపు-1ప్రిలిమినరీపరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

కలెక్టర్ హరిచందనా దాసరి
జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్

2





## ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 పరీక్షకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే

భువనగిరి,జూన్ 7 (ప్రజాజ్యోతి): శుక్రవారం నాడు ఆయన డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్రతో కలిసి కలెక్టరేట్ మీటింగ్ హాలులో విద్యుత్ మెడికల్,ఆర్టీసి,పోలీసు మున్సిపల్ తదితర సంబంధిత శాఖల అధికారులు,ఛీఫ్ సూపరింటెండెంట్లు,ఇన్విజీ లేటర్లతో జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఛీఫ్ సూపరింటెండెంట్ల పర్యవేక్షణలో గ్రూప్-1 పరీక్ష నిర్వహించబడుతుందని, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు పరీక్షా కేంద్రంలో కావలసిన అన్ని ఏర్పాట్లను నిర్వహిస్తారని, స్క్రైబ్ ల ఏర్పాటు, కేంద్రంలో సీటింగ్ అరేంజ్మెంట్లు, ప్రశ్నా పత్రాల ప్రోటోకాల్ ను పర్యవేక్షిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రంలో పరీక్ష నిర్వహణను ఇన్విజిలేటర్లు జాగ్రత్తగా పరిశీలించాలని, పరీక్షా సమయం పూర్తయ్యేంత వరకు ఎవరినీ బయటకు పంపకూడదని తెలిపారు. పోలీసులు పరీక్షా కేంద్రాలు, చుట్టుపక్కలా బందోబస్తు ఏర్పాట్లు చేస్తారని,50 మంది అభ్యర్థులకు ఒక ఐడెంటి ఫికేషన్ ఆఫీసరును నియమిం చడం జరిగిందని, అభ్యర్థుల ఐడి కార్డుతో హాల్ టిక్కెట్ పరిశీలించి పంపడం జరుగు తుందన్నారు.పరీక్ష నిర్వ హణలో ఎక్కడైనా నిబంధ నలను ఉల్లంఘిస్తే జిల్లా నోడల్ అధికారి, జిల్లా పోలీసు నోడల్ అధికారి, రీజనల్ కోఆర్డినేటర్ కు సమాచారం అందించడానికి అబ్జర్వర్లను కూడా నియమించడం జరిగిందని, పరీక్ష పేపర్లను స్ట్రాంగ్ రూము నుండి కేంద్రాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా రూట్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులు పక్కాగా నెరవేర్చాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు,పరీక్ష సిబ్బంది ఎవరికీ మొబైల్ ఫోన్ ల అనుమతి లేదని,ఎమర్జెన్సీ కొరకు ఒక్క ఛీఫ్ సూపరిం టెండెంట్ కు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. పరీక్ష కేంద్రాల లోనికి ఎలాంటి ..మిగతా 2లో

# జవాబిస్తారా.. కూల్చమంటారా

**శ్రీమతి సీత మెమోరియల్ స్కూల్‌కు నోటీసులిచ్చిన అధికారులు**
**పది రోజుల్లో రెండు సార్లు నోటీసులు**
**అక్రమంగా పాఠశాల భవనం నిర్మించి**
**గ్రామపంచాయతీకి లక్షల్లో పన్ను ఎగనామం**



చింతలపాలెం జూన్ 7 (ప్రజా జ్యోతి) :- చింతలపాలెం మండల కేంద్రంలోని శ్రీమతి సీతా మెమోరియల్ స్కూల్ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన పాఠశాల భవనం పై పలు పత్రికల్లో వచ్చిన వార్త కథనాలపై అధికార యంత్రాంగం కదిలింది. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది శ్రీమతి సీతా మెమోరియల్ స్కూలుకు రెండవ సారి నోటీసులు అందజేశారు. మొదటి నోటీస్ లో భాగంగా అక్రమంగా నిర్మించిన పాఠశాల భవనం పై ఎటువంటి అనుమతులు తీసుకోలేదని, అదేవిధంగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పంచాయతీ కార్యదర్శి సంతకం లేకుండా తీసుకున్నారని, భవనానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్ లతో వారం రోజుల్లో సమాధానం ఇవ్వాలని గ్రామపంచాయతీ ..మిగతా 2లో

# రాచకొండ గుట్టల్లో రైతులు, ఫారెస్ట్ అధికారుల మధ్య రగడ

**రాచకొండ గుట్టల్లో రైతులు, ఫారెస్ట్ అధికారుల మధ్య రగడ..**
**మొక్కలు కోసం గుంతలు తవ్వుతున్న అటవీ అధికారులు**
**ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్న రైతులు...**
**తరతరాలుగా సాగు చేస్తున్నాం... రైతులు**
**గతంలో కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు పట్టాలిచ్చారు**
**కెసిఆర్ మా భూములకు ఎసరు పెట్టాడు ... రైతుల ఆరోపణ**
**అటవీ శాఖ భూములు అంటున్న అధికారులు**
**మా భూములు అంటున్న రైతులు**

సంస్థాన్ నారాయణపురం, జూన్ 07, (ప్రజాజ్యోతి) : రాచకొండ గుట్టల్లో ఫారెస్ట్ అధికారులకు రైతులకు మధ్య రగడ జరుగుతున్నది. ఈ భూములు అటవీ శాఖకు చెందినవని ఇందులో చెట్లు నాటి హక్కు మాకు ఉందంటూ అటవీ అధికారులు గత రెండు మూడు రోజులుగా జెసిబి యంత్రంతో గుంతలు తవ్వుతున్నారు. దీనితో స్పందించిన అక్కడి రైతులు ఈ భూములను తరతరాలుగా నమ్ముకొని జీవిస్తున్నామని ఇక్కడ మొక్కలు నాటితే తాము వ్యవసాయం ఎలా చేసుకోవాలంటూ ఎదురు తిరిగారు. శు క్రవారం జెసిబి యంత్రాన్ని ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్నారు. దీనితో అటవీ అధికారులకు రైతులకు ..మిగతా 2లో





## ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 పరీక్షకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తరువాయి...

ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైలు ఫోన్ లు.కాలిక్యు లేటర్లు,చేతి గడియారాలు హాండ్ బ్యాగ్ లు, బ్లూటూత్ డివైస్ లు,పెన్ డ్రైవ్ లు, రైటింగ్ ప్యాడ్ లు,తెల్ల కాగితాలు అనుమతిం చబడవని సూచించారు.పరీక్ష రోజున పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిరాక్స్ కేంద్రాలను మూసివేసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ.... పరీక్ష నిర్వహణలో పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఉంటుందని,ట్రాఫిక్ నియంత్రణ పక్కాగా ఉంటుందనికేంద్రాల వద్ద పార్కింగ్ స్థలాలను గుర్తించడం జరిగిందని,అక్కడ మాత్రమే అభ్యర్థులు తమ వాహనాలను పార్కింగ్ చేయాలని,అభ్యర్థులు ముందు గానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని,సెల్ ఫోన్ లకు అనుమతి లేదని, ప్రతి 50,మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించినందున బయోమె ట్రిక్ విధానం సాఫీగా జరుగు తుందని అన్నారు.పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఇన్విజిలేటర్లు చూడాలని,అలాగే పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల చుట్టుపక్కలా,ఎలాంటి మైక్ శబ్దాలు లేకుండా ఛీఫ్ సూపరింటెండెంట్లు ముందు రోజే తగిన చర్యలు తీసుకో వాలని సూచించారు.ఎన్నికల ఏర్పాట్ల లాగానే గ్రూప్ -1పరీక్ష ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని అన్నారు.


కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, రీజనల్ కోఆర్డినేటరు బాలాజీ, కలెక్టరేటు విభాగం సూపరిం టెండెంట్ పారసిం హ్మారెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జవాబిస్తారా.. కూల్చమంటారా

మొదటి పేజీ తరువాయి...

అధికారులు నోటీసులో పేర్కొన్నారు. మొదటి నోటీసుల కు స్పందన లేకపోవడంతో రెండవ నోటీసులో భాగంగా మూడు రోజుల్లో స్కూలుకు సంబంధించిన సంబంధిత అనుమతి పత్రాలను గ్రామ పంచాయతీ సమర్పించాలని, లేని యెడల గ్రామపంచాయతీ

2018 చట్టం ప్రకారం అక్రమంగా నిర్మించిన పాఠశాల భవనంను కూల్చివేయడం జరుగుతుందని నోటీసులో పేర్కొన్నారు. స్కూల్ అనుమతుల విషయంలో పలు కథనాలు వస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించినట్టు తెలుస్తుంది.



# గ్రూపు-1ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ హరిచందనా దాసరి
### జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
### అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్



నల్లగొండ కలెక్టరేట్ జూన్ 7 (ప్రజా జ్యోతి): జూన్ 9 న నిర్వహించనున్న గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది జూన్ 9 న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను నల్గొండ జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది.నల్గొండ జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది .ఈ పరీక్ష లో 16899 మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను రాయనున్నారు పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోన్నారు.

పరీక్షలు నిర్వహించే రోజున అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 వ సెక్షన్ విధించనున్నారు. పరీక్ష కేంద్రాలకు 3 కిలో మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయనున్నారు. పోలీస్ ల ద్వారా అవసరమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. 47 పరీక్ష కేంద్రాలలో బందోబస్తు తోపాటు, పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు వెళ్లే ముందు తనిఖీచేయడం, అలాగే మహిళా అభ్యర్థుల తనిఖీకి మహిళా పోలీసులను సైతం నియమించారు. అనుమతించిన వారు తప్ప పరీక్ష కేంద్రాలలో ఇతరులు ఎవరు వెళ్లడానికి వీలులేదు. ప్రతి రూటుకి తప్పనిసరిగా భద్రత ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు చేస్తున్నారు మున్సిపాలిటీ ద్వారా పరిశుభ్రత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఆర్టీసీ ద్వారా అవసరమైనన్ని బస్సులను నడపనున్నారు. అంతేకాక అభ్యర్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫ్రీక్వెన్సీ సైతం పెంచనున్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నారు. అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. 10 తర్వాత వస్తే పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని అధికారులు స్పష్టం చేస్తున్నారు పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు.

పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే మొబైల్ ఫోన్ అనుమతి ఉంటుంది. పరీక్ష కేంద్రంలోకి క్యాలిక్యులేటర్లు , పేజర్లు ,టాబ్లెట్స్, పెన్ డ్రైవ్ లు, బ్లూటూత్ డివైస్లు, వాచ్ లు, మ్యాథమెటికల్ టేబుల్స్ ,లాక్ బుక్కులు, లాగ్ టేబుల్స్ తీసుకు రాకూడదు వాలెట్లు, హ్యాండ్ బ్యాగ్ లు, ఫోచస్, రైటింగ్ ప్యాడ్, నోట్ చార్ట్స్ ,లూజ్ సీట్లు, అలాగే బంగారు ఆభరణాలు, ఇతర గాడ్జట్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, రికార్డింగ్ వస్తువులు తీసుకు వచ్చేందుకు అనుమతించడం జరగదు అభ్యర్థులు బూట్లు కాకుండా చెప్పులు మాత్రమే వేసుకోని రావాలి.పరీక్ష పూర్తయ్యేంతవరకు అభ్యర్థులు పరీక్ష కేంద్రం వదిలి వెళ్ళకూడదు పరీక్ష కేంద్రం వదిలి వెళ్ళే ముందు తప్పనిసరిగా ఓఎంఆర్ ఆన్సర్ సీట్లను అప్పగించి వెళ్ళాల్సి ఉంటుంది.పరీక్ష కేంద్రంలో ఉదయం 9:30 గంటలనుండి అభ్యర్థుల బయోమెట్రిక్ ప్రారంభమవుతుంది అందువల్ల తప్పనిసరిగా బయోమెట్రిక్ వెయ్యాలి అలాగే ఎగ్జామినేషన్ తర్వాత తిరిగి వెళ్లే ముందు సైతం తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుంది బయోమెట్రిక్ వేయని, ఓఎంఆర్ ఆన్సర్ సీటును అప్పగించని అభ్యర్థుల ఓఎంఆర్ ల ఆన్సర్ మూల్యాంకనం చేయడం జరగదు. అలాగే పరీక్ష రాసే అభ్యర్థులు మెహెంది ధరించవద్దు తాత్కాలిక టాటూస్, అభ్యంతరకరమైన మెటీరియల్ ను ధరించడం వంటివి చేయకూడదు.ప్రతి అర్ధగంటకు ఒకసారి అభ్యర్థుల సౌకర్యార్థం బెల్ ను మోగించడం జరుగుతుంది అవసరమైతే ఇన్విజిలేటర్ ద్వారా సైతం అభ్యర్థులు సమయాన్ని తెలుసుకోవచ్చు

అభ్యర్థులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శిస్తే ఉపయోగకరంగా ఉంటుంది హాల్ టికెట్లు పై సూచనలు అన్నిటిని ప్రతి అభ్యర్థి తప్పకుండా చదువుకోవాలి .

# రాచకొండ గుట్టల్లో రైతులు, ఫారెస్ట్ అధికారుల మధ్య రగడ

మొదటి పేజీ తరువాయి...

మధ్య రగడ ప్రారంభమైంది. రెండు వర్గాలకు మధ్య వాగ్యుద్ధం జరిగింది. తమ జీవితాలపై అటవీ అధికారులు దెబ్బ కొడుతున్నారంటూ రైతులు వాపోయారు. తాము సాగు చేసుకుని జీవించే భూముల్లో అటవీ అధికారులు మొక్కలు నాటితే తామెలా జీవిస్తామని ప్రశ్నిస్తున్నారు. రాచకొండ పాట్ల గుట్టల్లో సర్వేనెంబర్ 192 లో సుమారు 300 ఎకరాల్లో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చెందిన బంటు, బోయ ఇతర పేద రైతులు వందమంది తరతరాలుగా సాగు చేస్తూ జీవిస్తున్నారు. గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు రైతులకు పట్టాల సైతం అందజేశాయి. ఇందిరా జలప్రభ పథకం ద్వారా బోర్లు వేసి కరెంటును సరఫరా చేశాయి. సుమారు 50 వరకు బోర్లు వేసుకొని వరి ఇతర పంటలను సాగు చేస్తున్నారు. పదికి పైనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రభుత్వమే మంజూరు చేసింది. వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న పేద రైతులపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం అటవీ భూములంటూ రైతులను అడ్డుకోవడం ప్రారంభించారు. ఇప్పటికే రాచకొండ వ్యాప్తంగా సాగు చేసుకుంటున్నా హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల చెందిన వందలాది ఎకరాల భూములలో మొక్కలు నాటి స్వాధీనం చేసుకున్నారు. తాజాగా పాట్ల భూముల్లోనూ అటవీ అధికారులు మొక్కలు నాటడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. జెసిబి యంత్రంతో గుంతలు తీస్తున్నారు. తమకు జీవనాధారం ఈ భూములను వదిలిపెట్టేది లేదని, భూముల పట్టాలు ధరణి ఆన్లైన్ లోనూ తమ పేర్లు ఉన్నాయని వివరిస్తున్నారు. ధరణిలో పేర్లు ఉన్న తమకు రైతుబంధు రైతు బీమా ను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇవ్వకుండా అడ్డుకుందని ఆరోపిస్తున్నారు. తమ భూములను కాల్ చేయడానికి గత ప్రభుత్వం అధికారులతో ఇబ్బందులను పెట్టడం ప్రారంభించిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు. గతంలో తమకు కాంగ్రెస్ తెలుగుదేశం ప్రభుత్వాలు పట్టాలు మంజూరు చేశాయని వివరించారు. తమ భూములకు రక్షణ కల్పించి తమ జీవనాధారాన్ని కోల్పోకుండా చూడాలని కోరుతున్నారు. అటవీ అధికారులను మా భూముల్లో గిరాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.







# హెూటల్స్, రెస్టారెంట్లపై ఆకస్మికతనిఖీలు

### ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి

నల్గొండ జూన్ 7, (ప్రజా జ్యోతి): నల్లగొండ మండల కేంద్రంలోని పలు హెూటల్స్ మరియు రెస్టారెంట్లపై జిల్లా ఇంచార్జ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి స్వాతి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా అపరిశుభ్రంగా ఉన్న వంట గదులను పరిశీలించి వారికి నోటీసులు అందజేశారు మరియు స్టోర్ రూమ్ లో 5000 రూపాయల విలువగల ఎక్స్పైడ్ ప్రొడక్ట్స్ ను తొలగించారు అలాగే రంగులు కలిపిన ఆహార పదార్థాలను సాస్ బాటిల్లను పెరుగు మరియు అల్లము లాంటి పదార్థాలను అనుమానించి అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కి పంపించారు రిపోర్ట్స్ కల్తీ అని తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా హెూటలలో అపరిశుభ్రత కలిగిన మరియు కల్తీ ఆహారం విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇకపై తరచుగా ఆకస్మిక దాడులు కొనసాగుతాయని విక్రయదారులు ముఖ్యంగా హెూటల్స్ నడిపేవారు ప్రజలకు నాణ్యమైన కల్తీ లేని ఆహారాన్ని అందించాలని లేనిచో వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్ఓసి చెక్కులు అందజేత

చౌటుప్పల్ జూన్ 7 ( ప్రజా జ్యోతి ) మండలం లోని కొయ్యలగూడెం, చెందిన ఆల్మసి పేట వెంకటయ్య, ఎల్లంబావి చెందిన చెన్న సుమన్ లు గత కొద్ది రోజుల గా అనారోగ్యం తో బాధపడుతున్నారు. ఈ విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దుష్టి కి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి వైద్య చికిత్స కోసం ఆల్మసి పేట వెంకటయ్య కు రూ.1 లక్ష్య పది వేలు ఎల్లంబావి కి చెందిన చెన్న సుమన్ లు రూ.2 లక్షల యాభై వేల విలువైన ఎల్ఓసిని సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయించారు. ఈ మేరకు శుక్రవారం ఆల్మసిపేట వెంకటయ్య,చెన్న సుమన్ లకు ఎల్ఓసి అనుమతి పత్రలను గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర గుంట వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య, సుమన్ ల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి,ఎల్ఓసి



మంజూరు కు సహకరించిన జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజ్ గౌడ్, ఆకుల ఇంద్రసేన రెడ్డి, బోయ దేవేందర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ-వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర గుంట వెంకటేష్, ఎల్లగిరి శివాలయం చైర్మన్ పాలది బిక్షపతి, కొయ్యలగూడెం రామాలయం చైర్మన్ కొలను మధుసూదన్, గుర్రం



మోహన్ రెడ్డి, మాచర్ల సంతోష్, కంది భూపాల్ రెడ్డి, ఎర్ర గుంట సర్వయ్య, ఎర్ర గుంట నర్సింహ, గుర్రం రామశంకర్, నరని భాస్కర్, రసాల నర్సింహా,వనం రాఘవేందర్,తొర్పునూరి లింగం స్వామి,ఆదిమూలం శ్రీనివాస్,బాలం శంకరయ్య, సూరకంటి మల్లారెడ్డి, అనబత్తుల ఉపేందర్, కర్నాటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండలంలో చెరువులు కుంటల స్థలాలు ఆక్రమణ

**స్పందించని అధికారులు**



రాజాపేట, జూన్ 7 (ప్రజా జ్యోతి)రాజపేట మండలంలో ఐబి పరిధిలోని ప్రభుత్వ కుంటలు చెరువులు అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. నమిల గ్రామ పరిధిలో ఉన్న కుంట స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జా చేసుకొని దర్జాగా ఫెన్సింగ్ చేశారు. శుక్రవారం ఇట్టి విషయాన్ని రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కుంట స్థలం అక్రములతో పాటు సంబంధిత కాలువను కూడా పూడ్చివేశారు. దీంతో కుంట లోకి నీరు రావడం కష్టతరంగా మారడంతో పాటు కాల్వల ద్వారా వెళ్లే నీరు పంట పొలాలను ముంచేత్తే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇలా మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో ఉన్న కుంటల చెరువుల పరిస్థితి ఇదేవిధంగా ఉందని రైతులు చెబుతున్నారు. నమిల కుంట కబ్జా విషయంపై సంబంధిత వ్యక్తిని వివరణ కోరగా తాను కుంట స్థలాన్ని కబ్జా చేయలేదని తాను కొనుగోలు చేసిన ఎకరం స్థలం పరిధిలో ఫెన్సింగ్ చేసినట్లు వివరించారు. అధికారులు వెంటనే స్పందించి మండలంలోని అన్ని కుంటలు చెరువుల స్టలాల ఆక్రములపై సర్వేలు చేసి చర్యలు తీసుకొని ప్రభుత్వ పరిధిలోని రైతులకు అవసరమయ్యే కుంటలు చెరువులను సంరక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## శర్భాపురంలో బడిబాట కార్యక్రమం

నాంపల్లి జూన్, 07(ప్రజాజ్యోతి):మండలంలోని శర్భాపురం గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి టిచర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలన్నారు. పిల్లలకు పోషకాలతో కూడిన బోజన సదుపాయాలు, ఆకర్షనీయమైన ఆట పాటలతో విద్యా ద్వారా మరియు శారీరకంగా, మానసిక వృద్ధి చెందుతారని తగు సూచనలు చూచించారు. ఈ విద్యా సంవత్సరం నుండి యునిఫాం అందజేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ 03 సంవత్సరాలు నిండిన పిల్లలను బడిలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని తల్లులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, మెంబెర్స్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన వంగూరి యాదగిరి






నల్లగొండ, జూన్ 7, (ప్రజా జ్యోతి): బహుజన సాహిత్య అకాడమీ వారు అందించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2024 సంవత్సరమునకు గాను తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ అసోసియేషన్ నల్గొండ జిల్లా అడిషనల్ సెక్రటరీ వంగూరు యాదగిరి ఎంపికైనట్లు శుక్రవారం జాతీయ అవార్డుకమిటీ వారు ప్రకటించారు. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బి.యస్.ఎ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టి బీసీ మరియు మైనార్టీ లా సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులకు రచయితలకు సంఘ సేవకులకు కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తామని తెలియజేశారు... ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ వెస్టర్న్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందజేయున్నట్లు తెలిపారు వెస్టర్న్ ఇండియాలోని ఐదు రాష్ట్రాలైన మహారాష్ట్ర మధ్యప్రదేశ్ గుజరాత్ రాజస్థాన్ మరియు గోవా రాష్ట్రాల నుండి సుమారుగా 500 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని తెలియజేశారు..

ఈ అవార్డు ఆహ్వాన పత్రము అందజేసిన వారిలో బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్ కోఆర్డినేటర్ అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్స్ ఉన్నారు.

## అనుమానిత వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వండి రూరల్ పోలీసుల విజ్ఞప్తి

భువనగిరి,జూన్ 7(ప్రజాజ్యోతి): భువనగిరి పరిసర గ్రామ ప్రజలకు భువనగిరి రూరల్ పోలీసు వారు పలు సూచనలు చేసారు. రాత్రి పూట ఆరు బయట,పడుకున్న వ్యక్తుల బంగారు,ఆభరణములు ఎత్తుకెళ్తు న్నందున రాత్రి పూట బంగారు ఆభరణములు ధరించి ఆరుబయట నిద్రించవద్దని అన్నారు. అదే విధంగా రాత్రి నిద్రించే సమయంలో ఇంటి తలుపు గడియ పెట్టుకోవాలి గ్రామంలోఎవరైనా అను మానిత వ్యక్తులు కనిపించిన, గ్రామ,శివారులో ఎవరైనా కొత్త వ్యక్తులు గుడారాలు వేసుకొని ఉన్న యెడల భువనగిరి రూరల్ పోలీసు8712662472, 8712662473 గల నెంబర్లకు ఫోన్ చేసి తెలపాలని భువనగిరి రూరల్ పోలీసులు విజ్ఞప్తి చేసారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు

తిరుమలగిరి జూన్ 7 (ప్రజా జ్యోతి): భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో ఘన విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఈరోజు హైదరాబాదులోని పెద్ద అంబర్పేట్ లోని తన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు తుంగతుర్తి



నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు విపి డానియల్ అధ్యక్షుడు మందుల బాబురావు జనరల్ సెక్రెటరీ రమేష్ గౌరవ సలహాదారులు వేముల హనుక్ చైర్మన్ స్వామి దాస్ సీయోను డీజే రాజ్ వాటం సామ్యూల్ సుధీర్

## బడిబాట కార్యక్రమం చేపట్టిన ఉపాధ్యాయులు

చౌటుప్పల్ జూన్ 7 ( ప్రజా జ్యోతి ) మండలం లోని దేవలమ్మ నాగారంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం బడిబాట కార్యక్రమం చేపట్టారు. గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా, మౌలిక వస్తువులను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గురువా రావు, సురేఖ, పద్మ, మేరీ,గీత, పత్రీషియ,అనిల్ కుమార్ రెడ్డి,శారదా తదితరులు పాల్గొన్నారు.





# భువనగిరి ఎంపీ ని కలిసిన రాచకొండ పిసి తండా గిరిజనులు

సంస్థాన్ నారాయణపురం, జూన్ 07, (ప్రజాజ్యోతి) : భువనగిరి పార్లమెంటు నుంచి నూతనంగా ఎన్నికైన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని రాచకొండ గుట్టలోని పీ సీ తాండ గిరిజనులు శుక్రవారం హైదరాబాదులో కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పీసీ తండాలో కాంగ్రెస్ పార్టీకి అన్ని పార్టీల కంటే ఎక్కువ ఓట్లు సాధించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి 426 ఓట్లు రాగా , బిజెపికి 98, టిఆర్ఎస్ కు 105, సిపిఎం కు 28 ఓట్లు మాత్రమే పోలైనట్లు కాంగ్రెస్ నాయకుడు మేఘవత్ లక్ష్మణ్ నాయక్ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి కి వివరించారు. కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేయించిన గిరిజన నాయకులను కార్యకర్తలను ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభినందించారు. మీకు అండగా ఉంటానంటూ హామీ ఇచ్చారు.

# అవినీతిమయంగా మారిన ఆధార్ నమోదు కేంద్రం

**స్థానిక ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసిన పట్టణ యువకుడు**

కోదాడ టౌన్ జూన్ 7 (ప్రజా జ్యోతి): ఆధార్ నమోదు కేంద్రం అవినీతి మయంగా మారిందని కోదాడ పట్టణానికి చెందిన పగడాల వాసు ఆరోపించారు. తన కుమారుని ఆధార్ కార్డు నమోదు చేయించేందుకు వెళ్లిన సందర్భంలో 50 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని, నిబంధనల ప్రకారం 0-5 సంవత్సరాలోపు పిల్లలకు ఉచితంగా ఆధార్ నమోదు చేయాల్సి ఉండగా ఆధార్ సెంటర్ వారు అవి ఏమి పట్టించుకోకుండా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇదే విషయమై స్థానిక ఎంఆర్ఓ కు సైతం శు క్రవారం ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు.

## మరణించిన సిపిఎస్ ఉద్యోగి కుటుంబానికి

# టిజీ యుటిఎఫ్ సంఘం బాసట

**1.20 లక్షల చెక్కు అందజేత**




మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజా జ్యోతి ): ఇటీవల అనారోగ్యంతో మరణించిన వృత్తి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎద్దు ఉపేందర్ కుటుంబానికి తెలంగాణ యుటిఎఫ్ సంఘం సభ్యులు బాసటగా నిలిచారు. కుటుంబ సభ్యులకు శుక్రవారం 1.20 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. స్థానిక టీచర్స్ భవన్లో జరిగిన ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి మాట్లాడుతూ సిపిఎస్ విధానం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఉపేందర్ కూడా సిపిఎస్ ఉద్యోగి కావడంతో కనీసం అంత్యక్రియలకు కూడా ప్రభుత్వం నుండి ఎలాంటి పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో ఉద్యోగుల కుటుంబాలను రోడ్డున పడేస్తున్న సిపిఎస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తమ సహచరుడి కుటుంబం రోడ్డు పాలు కాకుండా యుటిఎఫ్ సభ్యులు ముందుకు వచ్చి లక్ష ఇరవై వేల రూపాయలను పోగుచేసి చెక్కు ను ఉపేందర్ కుటుంబసభ్యులు ఎద్దు ఉమా, రవి, శరత్, లక్ష్మి,సురేష్ లకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బుక్క శ్రీనివాస చారి, జిల్లా కార్యదర్శులు మోర్తాల శ్రీనివాస్ రెడ్డి,చిన్న వెంకన్న,మండల బాధ్యులు కట్ల మధుసూదన్,పాల్వాయి శ్రీనివాస్,ఎం ప్రతాపరెడ్డి, అనంతరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ హాజరైన వట్టె జానయ్య యాదవ్

పెన్ పహాడ్ ప్రతినిధి 7 (ప్రజా జ్యోతి): మండలం పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన జాల నాగరాజు కూతురి నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టె జానయ్య యాదవ్ పాల్గొని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆవుల అంజయ్య యాదవ్,శ్రీనివాస్ రెడ్డి,ముక్కాల సుమన్,మామిడి శోభన్,బీసీ విద్యార్థి సంఘం నాయకులు వీరబోయిన లింగయ్య యాదవ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంకుడు గుంత ఉంటేనే.. నూతన భవన నిర్మాణాలకు అనుమతి

**మున్సిపల్ కమిషనర్ యూసుఫ్**

మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజా జ్యోతి ): ఇంకుడు గుంతల ఏర్పాటు ఉంటేనే నూతన భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తామని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రెండు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానాటికి భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని,పట్టణీకరణ వలన సిసి రోడ్లు,బిటి రోడ్లు ఏర్పాటు చేయడంతో వర్షపు నీరు ఇంకే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దీనివలన జలాలు పాతాళానికి చేరి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. ఈ క్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా నివాసాలు,పరిశ్రమలు,సంస్థలు, విద్యాలయాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని కోరారు. నూతన నిర్మాణాలలో కచ్చితంగా ఇంకుడు గుంతల ఏర్పాటు ఉంటేనే అనుమతి ఇస్తామని చెప్పారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.

# విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

**భారీగా ఆస్తి నష్టం**

**దిక్కుతోచని స్థితిలో రైతు చిల్లా వెంకటయ్య**

రామన్నపేట జూన్ 7 ప్రజా జ్యోతి: రామన్నపేట, విద్యుత్ షాక్ కి గురై గేదెలు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రామన్నపేట మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన చిల్ల వెంకటయ్య అనే రైతుకు చెందిన 5 గేదెలు రోజువారీగా మేతకి విడిచిపెట్టారు. అదే క్రమంలో సాయంత్రం మూడు గేదెలు తిరిగి వచ్చాయి. మిగితా రెండు గేదెలు తిరిగి రాకపోవడంతో రైతు వెంకటయ్య చుట్టూ ప్రక్కల ప్రాంతలో వెతికినా రాత్రి వరకు వాటి జాడ దొరకలేదు. అవి అటుగా వెళ్లి మండలంలోని మునిపంపుల గ్రామశివారు రైతుల భూమిలో గల కరెంట్ ట్రాన్స్ఫార్మర్ కి తగిలి షాక్ తో మృతి చెందినట్టు ఉదయం అక్కడి ప్రాంత ప్రజలు సమాచారం ఇవ్వడంతో వెళ్లి చూడగా అట్టి గేదెలు వెంకయ్యకు చెందినవి కావడంతో రైతు దిక్కు తోచని స్థితిలో ఉండి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రాణంగా పెంచి పోషించుకునే గేదెలు చనిపోవడంతో సుమారు వాటి విలువ రెండు లక్షల రూపాయల ఉంటుందని తనకి ఉన్న వాటిలో పెద్ద గేదెలు అందులో ఒకటి సుడితోటి, మరొకటి పాలు ఇచ్చే గేదెలు అవ్వడం వాటి ద్వారానే కుటుంబం జీవనం సాగిస్తున్నారు. రైతును ప్రభుత్వం చిరువ తీసుకుని ఆదుకోవాలని గ్రామస్థులు, చుట్టూహొప్రక్కల వారు కోరుతున్నారు.



# కరివిరాల గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసిందా..

**ఎంత చెప్పినా పట్టించుకోని నాధుడే కరువాయే....**
**పేరుకే ప్రత్యేక అధికారులు...**



నడిగూడం, జూన్ 7 ( ప్రజా జ్యోతి ): నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామం లో పారిశుద్ధ్యం సమస్యలు తలెత్తుతున్నాయి. చెత్త సేకరించడానికి గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఇది ఇలా ఉండగా.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే సర్పంచుల పదవి కాలం ముగియడంతో ఫిబ్రవరి ఒకటో తారీకు నుంచి ప్రత్యేక అధికారుల ను ప్రతి రెండు గ్రామాల కు ఒకరిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.ప్రత్యేక అధికారుల పర్య వేక్షణ లోపం వల్లనే గ్రామంలో పారిశుధ్యం పడకేసిందని పంచాయతీ సిబ్బంది వీధుల వెంట చెత్త సేక రించడానికి గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు రావట్లేదని, గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ని విధులకు నిర్వహించకుండానే సంబంధిత అధికారులు బిల్లులను పెట్టుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను పంపించమని గ్రామ సెక్రెటరీ ఎన్ని సార్లు ఫిర్యాదు చేసి న స్పందించకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరి స్తున్నారు. దీంతో వీధుల వెంట చెత్తని సేకరించడానికి ట్రాక్టర్ రావట్లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి దు ర్వాసనతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు తక్షణమే సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.





# విద్యుత్ బిల్లులపై లొల్లి

**ఫిర్యాదులు స్వీకరించిన కోదాడ ఏడిఈ వెంకన్న**

చింతలపాలెం జూన్ 6 (ప్రజా జ్యోతి) :- మండలం లోని విద్యుత్ వినియోగదారులకు కొత్తగా బిగించిన మీటర్లలో అత్యధిక బిల్లులు రావడంతో పాటు మండల కేంద్రంలోని విద్యుత్ సమస్యలపై పలు ఫిర్యాదులు అందడంతో కోదాడ ఏడిఈ వెంకన్న శుక్రవారం చింతలపాలెం గ్రామపంచాయతీ లో ఫిర్యాదులు స్వీకరించారు. కొత్తగా మార్చిన మీటర్ల ద్వారా ఎక్కువ బిల్లులు రావడంతో 73కు పైగా ఫిర్యాదులు అందాయి. విచారణ అనంతరం బిల్లులు రాని మీటర్ల ను మార్చడానికి స్టక్ అప్ కొట్టి రెండు నెలలు అవుతుందని, యావరేజ్ తీసుకోవడం జరిగిందని ఈ 73 మీటర్ల బిల్లులపై రివిజన్ చేపట్టి వినియోగదారులకి న్యాయం జరిగేలా చేస్తామని, ఆందోళన చెందవద్దని తెలిపారు. మీటర్ రీడర్ లు డబ్బులు తీసుకుని రీడింగ్ లో తేడా చేస్తున్నారని చేస్తున్నారని నెమ్మోజు వెంకటేశ్వర చారి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో చింతలపాలెం ఏఈ హారిక, లైన్ మెన్ రమణారెడ్డి,అసిస్టెంట్ లైన్ మెన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి బడిబాట కార్యక్రమం ప్రారంభం

**నేటి బాలలే రేపటి పౌరులు**
**పిల్లలను తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలి**
**ఆటపాటలతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నాం**
**హనుమాన్ నగర్ అంగన్వాడి టీచర్ వినోద**




దేవరకొండ జూన్ 7 (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ప్రారంభించారు దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ వినోద తమ సిబ్బందితో కలిసి అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్వాడి కేంద్రం టీచర్ వినోదం మాట్లాడుతూ తల్లి లాగా పిల్లలను ఆదరిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను పంపించాలని వీధి వీధి తిరుగుతూ పిల్లలతో మమేకమై ప్రతి తల్లిదండ్రులకి బడిబాట కార్యక్రమాన్ని గురించి తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లలకు మెరుగైన విద్యతో పాటు ఆటపాటలు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తల్లిదండ్రులకు వివరించారు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు తల్లులకు పాలు,గుడ్లు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు పిల్లలు చిన్న వయసు నుండి విద్యను అభ్యసిస్తే చాలా గొప్పవారు అవుతారని దేశం పురోగతి చెందుతుందని అంగన్వాడి టీచర్ వినోద తల్లిదండ్రులకు వివరించారు. ఇటి కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది అయినా ఆయమ్మ సులోచన మరియు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కల్లేపల్లి దేవాలయం వద్ద అమ్మకాల హక్కు కోసం ముగిసిన బహిరంగ వేలం

**ఆలయానికి 27.72 లక్షల రాబడి**

మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజా జ్యోతి ): నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో ప్రసిద్ధిగాంచిన కల్లేపల్లి బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం వద్ద విక్రయాల హక్కుల కోసం శుక్రవారం జరిగిన బహిరంగ వేలం పాటలు ప్రశాంతంగా ముగిశాయని దేవాలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. సంవత్సరం కాలం పరిమితి లో వివిధ రకాల వస్తువుల విక్రయాలు, సేకరణల కోసం ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే బహిరంగ వేలం పాటలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రమేష్ పరిశీలకులుగా దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందినవారు పెద్ద ఎత్తున పాల్గొని హక్కులు దక్కించుకున్నారు. కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు 17 లక్షల 80 వేలకు రాళ్ళావాగుతండా కు చెందిన ధీరావత్ పున్నా నాయక్ దక్కించుకోగా, పూలు అమ్ముకునే హక్కు కల్లేపల్లి గ్రామానికి చెందిన మాలోత్ భీమా నాయక్ 2 లక్షల 22 వేలకు, లడ్డు ప్రసాదాలు అమ్ముకునే హక్కు కల్లేపల్లి గ్రామానికి చెందిన మాలోత్ రవి నాయక్ 6 లక్షల70వేల రూపాయలకు దక్కించుకున్నారు. వేలంపాటల ద్వారా దేవాలయానికి 26.72 లక్షల ఆదాయం సమకూరినట్లు, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 4.57లక్షల అదనంగా వచ్చిందని ఈవో కొండారెడ్డి తెలిపారు.కాగా దున్నపోతులు సమకూర్చుకునే హక్కు, కొబ్బరి చిప్పలు, తలనీలాలు సేకరించే హక్కుల పై నిర్వహించిన వేలం పాటలో గత సంవత్సరం కంటే తక్కువగా ఆదాయం రావడం తో వాటిని రద్దుచేసి తిరిగి ఈనెల 14వ తారీకున వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఈవో కొండారెడ్డి, దేవాలయ చైర్మన్ ధీరావత్ భాష్యా నాయక్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భీమ,సోమయ్య,జానకి రాములు,తాజా మాజీ సర్పంచ్ మాలోత్ జనార్ధన్ నాయక్,ఎంపీటీసీ ధీరావత్ శారదా పాచ్చు నాయక్, వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్, పూజారులు ధీరావత్ వెంకటేశ్వర్లు నాయక్,రాంమ్మోహన్,దస్య, ఎర్ర నాయక్, కోటేష్, లింగా నాయక్,మేఘ,వాగ్యా, తదితరులు పాల్గొన్నారు.